4.7.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి:69 సంచిక:27 విడిప్రతి రూ.2.00లు Phone: 327354 Regd. No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

**పెద్ద ఇల్లు బాడుగకు ఇవ్వబడును**

నెల్లూరు, దర్గామిట్ట ఎల్‌ఐసి ఆఫీసు ఎదురుగా సిసిఎస్ నగర్‌లో సుమారు 4900 చదరపు అడుగుల కట్టుబడి గల పెద్ద బిల్డింగ్ ఆఫీసులకు, కోచింగ్ సెంటర్లకు బాడుగకు ఇవ్వబడును. వివరములకు

ఫోన్: 328626

# నక్సలైట్లకు ప్రభుత్వం దాసోహం!

**రైళ్లను నడపలేక నిలిపివేసే అవమానకర పరిస్థితికి దిగజారి పోయింది రాష్ట్ర ప్రభుత్వం; తెలంగాణా జిల్లాల్లో నక్సలైట్లు చెప్పిందే వేదం; పోలీసులు నిస్సహాయులై పోయారు; ప్రజా ప్రతినిధులు పారిపోతున్నారు!**

నక్సలైట్ల సమస్య రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద సంకటంగా తయారైంది. తెలంగాణా జిల్లాలలో ప్రభుత్వ అస్తిత్వాన్ని సవాల్ చేస్తున్నారు వారు. ఒక రకంగా చెప్పాలంటే వరంగల్, అదిలాబాద్, నిజామాబాద్, కరీం నగర్, మహబూబ్ నగర్ జిల్లాలు నాలుగింటిలోనూ ప్రభుత్వ మన్నదే లేదు. నక్సలైట్లు పరిపాలిస్తున్నారు. వారు చెప్పిందే శాసన మక్కడ. వారు గీచిన గిరి దాటే సాహసం ఎవరికీ లేదు. ఎమ్మెల్యేలు, స్తోమత కల్గిన మండల స్థాయి ప్రజా ప్రతినిధులు తమ మకాం హైదరాబాద్‌కు మార్చేశారు. గ్రామాలలో వుండేవారు అన్నలు ఎట్లా చెపితే అట్లా, బుద్ధిగా నడుచు కొంటున్నారు. కలెక్టర్లు, ఎస్పీలు తమ తమ బంగళాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య కాలక్షేపం చేస్తున్నారు. వారు ఎంతో అవసరం పడితే తప్ప గ్రామాలకు వెళ్లడం లేదు. వెళ్లినా యుద్ధరంగంలో వలె జాగ్రత్తలు తీసుకొంటున్నారు. గ్రామాలలో, మండలాలలో వుండే ఉద్యోగులు, అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులను ప్రక్కన పెట్టి, నక్సలైట్ల ఆదేశాల ప్రకారం నడవ వలసిందే. పై నుంచి క్రింద వరకు ఎవరు ఏ స్థాయిలో అన్నలను ధిక్కరించినా – శిక్ష చాలా కఠినంగా వుంటుంది. పత్రికా విలేఖరులూ ప్రాణ భయంతో పనిచేస్తున్నారు. ఒక విధమైన ఉద్రిక్త వాతావరణం నెలకొని వుంది ఆ జిల్లాలలో! తమను ఎవరో రహస్యంగా పరిశీలించి చూస్తున్నారనే గిలితో సతమత మౌతున్నారు ప్రజలు. మెదక్, నల్గొండ, ఖమ్మం వంటి తతిమా తెలంగాణా జిల్లాలు; తూర్పు గోదావరి, విశాఖ పట్నం, శ్రీకాకుళంలలో ఏజన్సీ ప్రాంతాలలోనూ ఇదే పరిస్థితి, గోదావరి జిల్లాలలో గిరిజనులను రెచ్చగొట్టి, భూ వివాదాలు సృష్టించి, అల్లకల్లోల వాతావరణం సృష్టించ డానికి నక్సలైట్లు చేసిన కృషి చాలా వరకు ఫలించిందనే చెప్పాలి. మన్యం వీరుల తరహాలో విల్లంబులు ధరించి పోలీసులకు ఎదురు తిరుగు తున్నారు గిరిజనులు. గిరిజనుల గూడెంలకు వెళ్లాలంటే పోలీసులతో సహా అధికారు లందరికీ గుండెలు గుబగుబ లాడుతున్నాయి.

నక్సలైట్లు తమకు నచ్చిన వారిని, నచ్చిన చోట, నచ్చిన రీతిలో మట్టు బెడుతుంటే పోలీసు యంత్రాంగం నిస్సహాయంగా చూస్తుండి పోతున్నది. పల్లెలకు, పట్నాలకు మధ్య తీవ్రవాదులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారని తెలిసీ మౌనంగా చూస్తుండి పోతున్నది. దానితో వారి విధ్వంస కాండ విశృంఖలంగా జరిగి పోతున్నది. రైల్వే స్టేషన్లను సైతం తమ స్వాధీనం చేసుకొని, గంటల పర్యంతం అక్కడే తిష్టవేయ గల్గుతున్నారు. పట్ట పగలు రైలు పట్టాలు తొలగిస్తున్నా అడ్డగించే సాహసం ఎవరికీ లేదు. హైదరాబాదు – నిజామాబాద్‌ల మధ్య రైళ్లను శాశ్వతంగా రద్దు చేసి పారేసారంటే పరిస్థితి ఎంతగా అదుపు తప్పి పోయిందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం భేషరతుగా నక్సలైట్లకు సరెండర్ అయిపోయిందన్న వాస్తవాన్ని ఈ రైళ్ల రద్దు నిర్ణయం ప్రతి ఫలిస్తున్నది. అగ్ని పర్వతం బ్రద్దలైనంత తీవ్రంగా తీవ్రవాదంతో అట్టుడికిన పంజాబ్‌లో సైతం ఇంతటి క్లిష్ట పరిస్థితి ఎప్పుడూ ఏర్పడ లేదు. ప్రభుత్వ స్థాయిలో రాజకీయంగా నిర్దుష్ట నిర్ణయాలు తీసుకోలేని బలహీనత; పోలీసు యంత్రాంగంలో నిర్వీర్యమై పోయిన నైతిక బలం ఈ దుస్థితికి కారణం. తీవ్రవాదాన్ని తీవ్రంగా అణచి వేసే నిర్ణయం తీసుకొనేందుకు చంద్ర బాబు సంకోచిస్తున్నారు. అది తనకు రాజకీయంగానూ, వ్యక్తిగతంగానూ ప్రమాద కరమని ఆయన భయం. అందువల్లనే పోలీసులూ ముందుకు వెళ్లకుండా పగ్గాలు పట్టి లాగుతున్నారు.

కొరవ 12 పేజీలో

# ఎమ్మెల్యేల చిటపటలు

**రోజుకొక పనిపెట్టి పైరవీలకు వ్యవధి లేకుండా చేస్తున్నందుకు మండిపడ్తున్నారు!**

ఎమ్మెల్యేలు మద్యం వ్యాపారంతో మమేకమై పోవడం చంద్రబాబును ఆందోళనకు గురి చేస్తూంది. మరీ ముఖ్యంగా రాయలసీమ జిల్లాలలో బ్రాందీ స్మగ్లింగ్, చీప్ లిక్కర్ అక్రమ తయారీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోనే జరుగు తూంది. నెలనెలా ఇంచు మించు వెయ్యి కోట్ల వ్యాపారం వీరి మద్ధతుతో అక్రమంగా జరిగి పోతున్నదని అంచనా. ప్రొహిబిషన్ ఎత్తివేసిన తర్వాత చాలా మంది ఎమ్మెల్యేలు లక్షాధికారులై పోయారు. కొందరు నెలకు పది లక్షల వరకు ఆర్జిస్తున్నారట. పాండిచ్చేరి, గోవా, కర్ణాటక, రాజస్థాన్‌ల నుంచి ఎక్సయిజ్, సేల్స్ టాక్స్ కట్టని బ్రాందీ సీసాలు వేల సంఖ్యలో వచ్చి పడుతున్నాయి. ఆ లారీలు చెక్‌పోస్టుల్లో చెక్ కాకుండా వుండడానికి ఎమ్మెల్యేలు తమ రాజకీయ బలం వుపయోగి స్తున్నారు. అక్రమ బ్రాందీ సిండికేట్లు బలపడి పోతున్నాయి. వీటిని అదుపు చేయడం ఎక్సయిజ్ శాఖ తరం కావడం లేదు.

* * *

# మంత్రులది మరీ హీనం

**యోగా శిక్షణ, పంచ్ కార్డులతో బడిపిల్లల వలె సెక్రటేరియట్‌కు అతుక్కొని పోవలసి వస్తూంది!**

మంత్రుల పరిస్థితి ఇంకా హీనం. జిల్లాలలో కార్యక్రమాలతో పాటు – హైదరాబాద్‌లోనూ వారిని స్వేచ్ఛగా కాలం గడప నివ్వడం లేదు. పొద్దున ఏడు గంటల కల్లా సెక్రటేరియట్‌కు వచ్చి, యోగా క్లాసులకు హాజరై, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు విని, ఉద్యోగస్తుల వలె బుద్ధిగా టైంకు పంచ్‌కార్డుతో అటెండెన్స్ వేసుకొని, సాయంత్రం వరకు ఆఫీసులోనే కాలం గడప వలసి వస్తున్నది. ఏ మంత్రి సెక్రటేరియట్ ఎప్పుడు వదలి వెళ్లాడో కంప్యూటర్‌లో చూస్తున్నారు ముఖ్య మంత్రి. అందువల్ల హెడ్మాష్టర్‌ను చూసి భయపడే పిల్లవాళ్ల వలె సీటుకు అతుక్కొని వుండి పోతున్నారు మంత్రులు.

* * *

సిమెంటు రంగంలో రారాజు



ప్రియా సిమెంట్

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ వారి ఉత్పాదన



# డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి

## అకాడమీ ఫర్ ఉమెన్

To be affliated to S.V. University.

కస్తూరిదేవి విద్యాలయ ప్రాంగణం, దర్గామిట్ట, నెల్లూరు - 3.

శ్రీ కస్తూరిదేవి విద్యాలయ స్థాపనలోనే గాక ఆ సంస్థ నిర్వాహక కమిటీకి ఇరవై ఏళ్లు అధ్యక్షుడిగా విశేష సేవలందించిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారి ఆశయసిద్ధిగా ఆయన పేర స్థాపించబడుతున్నది.

## డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అకాడమీ ఫర్ ఉమెన్

### అడ్మిషన్ నోటీసు

| కోర్సు | సబ్జక్ట్ | మీడియం | |
|---|---|---|---|
| బి.యస్.సి. | లెక్కలు<br>ఫిజిక్స్<br>కంప్యూటర్ సైన్సు | యింగ్లీష్ మీడియం | బాలికలకు మాత్రమే |
| బి.యస్.సి. | బయోకెమిస్ట్రీ<br>జూయాలజీ<br>కెమిస్ట్రీ | యింగ్లీష్ మీడియం | బాలికలకు మాత్రమే |
| బి.యస్.సి. | మైక్రో బయాలజీ<br>జూయాలజీ<br>కెమిస్ట్రీ | యింగ్లీష్ మీడియం | బాలికలకు మాత్రమే |

**14-07-97 నుండి అడ్మిషన్లు జరుగును**

అప్లికేషనులు, ప్రాస్పెక్టస్‌లు మరియు యితర వివరములు కొరకు
కరస్పాండెంట్, కస్తూరిదేవి విద్యాలయ కమిటి, దర్గామిట్ట, నెల్లూరు, ఫోను: 326461
వారి వద్దనుండి పొందవచ్చును.

కమిటి సభ్యులు:
శ్రీ కొండా బలరామిరెడ్డి
శ్రీ తిక్కవరపు కోదండరామిరెడ్డి
శ్రీమతి ఎఢ్లపల్లి అమృతవల్లి
శ్రీమతి ఎ. ఉషారెడ్డి
శ్రీమతి టి. షాలిని

ఇట్లు

శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి,
ప్రెసిడెంట్.

శ్రీ జె.వి. రెడ్డి,
సెక్రటరీ మరియు కరస్పాండెంటు.

ROOPA ADS, Ph:323486, 328957.

